క్లుప్తంగా

వాహనదారులపై కేసులు



స్వాధీనం చేసుకున్న మోటార్ సైకిళ్లతో సీఐ క్రాంతికుమార్, సిబ్బంది

అమలాపురం టౌన్: అమలాపురంలో మోటారు సైకిళ్ల సైలెన్సర్లు తీసేసి భయంకరమైన ధ్వనులతో ప్రజలకు అసౌకర్యం కలిగించిన 11 మంది యువకులపై కేసులు నమోదు చేసి, వాహనాలను స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ ఎం.అంబికా ప్రసాద్ తెలిపారు. అమలాపురంలో శుక్రవారం తెల్లవారు జాము నుంచి ఉదయం వరకూ సైలెన్సర్లు తీసేసిన మోటారు సైకిళ్లపై ప్రమాదకరమైన విన్యాసాలు చేస్తూ భారీ శబ్దాలతో సాధారణ ప్రజలకు ఇబ్బంది కలిగించారని చెప్పారు. రోడ్లపై ప్రమాదకర పరిస్థితుల్లో రైడింగ్ చేశారన్నారు. పట్టణ సీఐ టి.క్రాంతికుమార్, పట్టణ ఎస్సైల ఆధ్వర్యంలో 11 మందిపై కేసులు నమోదు చేశామని డీఎస్పీ అంబికా ప్రసాద్ వివరించారు. ఇలాంటి ప్రమాదకర డ్రైవింగ్‌లు చేస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

శివాళినికి సంఘమిత్ర ప్రతిభా పురస్కారం



సర్పంచ్ శివాళినికి పురస్కారం అందిస్తున్న లక్ష్మీపార్వతి, కొమ్మినేని

అమలాపురం రూరల్: ఫిలాంత్రోపిక్ సొసైటీ ఆధ్వర్యంలో విజయవాడలోని హోటల్ ఐలాపురంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన వారికి అవార్డులు ప్రదానం చేశారు. ఉత్తమ సేవలకు గాను ఇందుపల్లి సర్పంచ్ చొల్లంగి శివాళినికి స్వామి వివేకానంద సంఘమిత్ర జాతీయ ప్రతిభా పురస్కారం లభించింది. ఈ మేరకు రాష్ట్ర తెలుగు సాంస్కృతిక భాషా చైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి, రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస్, ప్రముఖ వక్త షరీఫ్ చేతుల మీదుగా పురస్కారం అందించారు.


గోదాదేవికి క్షీరాన్నం నివేదన



తాళ్లరేవు కేశవస్వామి ఆలయంలో గోదాదేవికి క్షీరాన్నం నివేదించిన దృశ్యం

తాళ్లరేవు: కేశవపురంలోని శ్రీదేవి, భూదేవి సమేత కేశవస్వామివారి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా శుక్రవారం గోదాదేవి అమ్మవారికి క్షీరాన్నం నివేదించారు. ఆలయ ఈఓ యర్రా వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో చైర్మన్ కొల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా గోదాదేవికి ఆలయ అర్చకుడు పెద్దింటి శ్రావణకుమార్ విశేష పూజలు నిర్వహించి క్షీరాన్నం నైవేద్యంగా సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

కార్మికులకు దుస్తుల పంపిణీ



కార్మికులకు యూనిఫాం అందజేస్తున్న సర్పంచ్ గోవలక్ష్మి తదితరులు

తాళ్లరేవు: సంక్రాంతిని పురస్కరించుకుని గాడిమొగ పంచాయతీలో పనిచేస్తున్న 50 మంది పారిశుధ్య కార్మికులకు సర్పంచ్ కామాడి గోవలక్ష్మి యూనిఫాం అందజేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో కార్మికులకు ఒక్కొక్కరికీ రెండేసి జతల చొప్పున దుస్తులు పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల శుభ్రతకు పారిశుధ్య కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. పంచాయతీ కార్యదర్శి వీజేవీ రమణ, ఉప సర్పంచ్ కె.లోకేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అభయారణ్యం అందరిదీ

- నందర్శకులకు మరింత అనుభూతి
- సంక్రాంతి సందడికి ముస్తాబు
- రూ.25 లక్షలతో అభివృద్ధి పనులు
- నేటి నుంచి అట్టహాసంగా ప్రారంభం



ఉర్రూతలూగించే బోటు షికార్



పక్షులు, మొక్కలను వీక్షించేందుకు ఏర్పాటు చేసిన ప్రకృతి స్టాల్

తాళ్లరేవు: ప్రముఖ పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న కోరంగి అభయారణ్యం సంక్రాంతి సందడికి ముస్తాబైంది. ప్రకృతి ఒడిలో చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ఆటపాటలతో సరదాగా గడిపే క్షణాలకు వేదిక కాబోతోంది. సందర్శకులను మరింత ఆకర్షించడంతో పాటు వినోదాన్ని పంచే విధంగా అటవీ శాఖ మరిన్ని సదుపాయాలు కల్పించింది. రూ.25 లక్షలతో అభయారణ్యంలో విశేషాలను తెలియజేసే మినీ థియేటర్, మత్స్య, పక్షిజాతులను వీక్షించే విధంగా అక్వేరియం, ప్రకృతి స్టాల్స్‌ను ఏర్పాటు చేసింది. వీటిని శనివారం నుంచి అందుబాటులోకి తేనున్నట్లు అటవీశాఖ అధికారులు ప్రకటించారు. ఏటా జిల్లా నలుమూలల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి పర్యాటకులు ఇక్కడకు వస్తుంటారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఉల్లాసంగా గడుపుతుంటారు. సందర్శకుల కోసం తాగునీరు, తినుబండారాలు శీతల పానీయాల దుకాణాలను ఏర్పాటు చేశారు.

ప్రత్యేక ఆకర్షణగా ఎక్వేరియం

అభయారణ్యంలో సంచరించే మత్స్య జాతులను పర్యాటకులు వీక్షించే విధంగా నూతనంగా భారీ ఎక్వేరియం ఏర్పాటు చేశారు. ఇది ప్రత్యేక ఆకర్షణ కానుంది. దీంతో పాటు మడ అడవుల ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా డాక్యుమెంటరీని రూపొందించి మినీ థియేటర్‌లో పది నిమిషాలు ప్రదర్శించే విధంగా ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా వివిధ రకాల పక్షులను పర్యాటకులు చూసే విధంగా ప్రత్యేక భారీ పంజరాలను పెట్టారు. వివిధ రకాల మొక్కలను ప్రదర్శించనున్నారు. ఆసక్తి ఉన్నవారికి మొక్కలను విక్రయించనున్నారు.

అలరించనున్న బోటు షికార్

అభయారణ్యంలో పర్యాటకులకు బోటు షికార్ ప్రత్యేక అనుభూతినిస్తుంది. ఏపీ టూరిజం, అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ బోట్లపై గోదావరి పాయలో ప్రయాణించి సముద్రం కలిసే ప్రాంతానికి తీసుకువెళ్తారు. అక్కడి నుంచి మడ అడవుల అందాలతో పాటు, కాకినాడ సిటీ అందాలు పర్యాటకులను అలరిస్తాయి. మడ చెట్లపై సంచరించే వివిధ రకాల పక్షులు, జంతువులు ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటాయి. అదేవిధంగా కేరళా తరహాలో మడ అడవుల్లో ఉండే చిన్నపాటి క్రీకు (పిల్ల కాలువలు)ల్లో పర్యాటకులు బోట్లపై సందర్శించే విధంగా క్రీక్ విజిట్‌లను ఏర్పాటు చేశారు. ఇది మరచిపోలేని అనుభూతిని మిగుల్చుతోంది.

ప్రత్యేక ఏర్పాట్లు చేశాం..



అభయారణ్యాన్ని సందర్శించే పర్యాటకులకు మరింత ఆనందాన్ని అందించేందుకు సౌకర్యాలు ఏర్పాటు చేశాం. మినీ థియేటర్, అక్వేరియం, ప్రకృతి స్టాల్స్ అందంగా తీర్చిదిద్దాం. అధికశాతం మంది బోటు షికారు చేసే విధంగా చర్యలు తీసుకున్నాం. ప్రభుత్వ బోట్లతో పాటు మరికొన్ని ప్రైవేట్ బోట్లను ఏర్పాటు చేస్తున్నాం. లైఫ్ జాకెట్ వేసుకున్న వారిని మాత్రమే బోటు షికారుకు అనుమతిస్తాం.

– ఎస్ఎస్ఆర్ వరప్రసాద్, ఫారెస్ట్ రేంజర్, కోరంగి అభయారణ్యం

అంబేడ్కర్ విగ్రహ నిర్మాణం.. చరిత్రాత్మకం

ఎమ్మెల్సీ ఇజ్రాయిల్



అమలాపురం టౌన్: విజయవాడలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భారీ కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెలకొల్పడం ఓ చరిత్రాత్మక ఘట్టమని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. శుక్రవారం అమలాపురంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ నెల 19న అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే మహత్తర కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. విజయవాడలో 18.81 ఎకరాల్లో 81 అడుగుల పీఠంపై రూ.400 కోట్లతో 125 అడుగుల ఎత్తుతో నిర్మించిన అంబేడ్కర్ భారీ విగ్రహాన్ని చూస్తే సీఎం జగన్‌కు అంబేడ్కర్ అంటే ఎంత అభిమానమో తెలుస్తుందన్నారు.

15 నుంచి 17 వరకూ సెలవులు

యానాం: నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలకు సంక్రాంతి సెలవులను ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకూ ప్రకటిస్తూ శుక్రవారం డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ జేడీ డాక్టర్ వీజీ శివగామి ఆదేశాలు ఇచ్చారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు తరలిరండి



ఫ్లెక్సీపై సంతకం చేస్తున్న వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర

అమలాపురం టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సారథ్యంలో విజయవాడలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భారీ విగ్రహాన్ని, అంబేడ్కర్ స్మృతి వనాన్ని ఈ నెల 19న ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుంచి అధిక సంఖ్యలో తరలిరావాలని వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టపర్తి నాగేంద్ర పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక సూర్యనగర్‌లోని వార్డు సచివాలయంలో శుక్రవారం ఏర్పాటైన సంతకాల సేకరణ కార్యక్రమానికి నాగేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని తొలి సంతకాన్ని చేశారు. తొలుత వార్డు సచివాలయంలో డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు కడలి సత్యనారాయణ, కొవ్వెల సుబ్బారావు, వార్డు సచివాలయ కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సామాజిక సమతా సంకల్ప కార్యక్రమాలు

అమలాపురం టౌన్: విజయవాడలో 19న అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణ నేపథ్యంలో అమలాపురంలో సామాజిక సమతా సంకల్ప కార్యక్రమాలు జరిగాయి. ఆయా సచివాలయాల్లో ఫ్లెక్సీలపై కౌన్సిలర్లు, ఆయా వార్డుల నాయకులు సంతకాలు చేశారు. కల్వకొలనువీధి వార్డు సచివాలయంలో టీడీపీ కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, జనసేన నాయకుడు పిండి రాజా, వంటెద్దు వారి వీధి సచివాలయంలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘ గౌరవాధ్యక్షుడు వంటెద్దు వెంకన్నాయుడు, 25వ వార్డు సచివాలయంలో వార్డు కౌన్సిలర్ నాగ సుధారాణి, వైఎస్సార్ సీపీ నాయకుడు దొంగ చిన్నా, 27వ వార్డు సచివాలయంలో కౌన్సిలర్ బండారు గోవిందు తదితరులు సంతకాలు చేశారు. 23వ వార్డు సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి ముఖ్య అతిథిగా పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఫ్లెక్సీపై సంతకం చేశారు.

తాళ్లరేవు: గాడిమొగ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కామాడి గోవలక్ష్మి అధ్యక్షతన సామాజిక సమతా సంకల్ప కార్యక్రమం జరిగింది. పంచాయతీ కార్యదర్శి వీజేవీ రమణ, నాయకులు కామాడి మాతరాజు, లోకేష్, ప్రజా సంఘాల నాయకుడు టి.ఈశ్వరరావు, దళిత నాయకులు ఫ్లెక్సీపై సంతకాలు చేశారు.

యువతకు వివేకానందుడు స్ఫూర్తి కావాలి



అమలాపురంలో స్వామి వివేకానంద విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మంత్రి విశ్వరూప్ తదితరులు



వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ శుక్లా, అధికారులు

అమలాపురం టౌన్: విశ్వగురువు స్వామి వివేకానందను నేటితరం స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. స్వామి వివేకానంద జయంతి, యువజనోత్సవం సందర్భంగా స్థానిక ఎర్ర వంతెన వద్ద వివేకానంద కాంస్య విగ్రహానికి మంత్రి పూలమాలలు వేశారు. స్థానిక వివేకానంద సేవా సమితి, నేదునూరు వివేకానంద యువత సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలను మంత్రి విశ్వరూప్ ప్రారంభించారు. వివేకానంద దేశాన్ని జాగృతం చేశారని మంత్రి విశ్వరూప్ గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు మంత్రి బహుమతులు ప్రదానం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, కమిషనర్ ఒమ్మి అయ్యప్పనాయుడు, డీఎస్పీ ఎం.అంబికా ప్రసాద్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు సంసాని బులినాని తదితరులు వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేశారు. వీరితో పాటు జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘ గౌరవాధ్యక్షుడు వంటెద్దు వెంకన్నాయుడు, బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లా పవన్‌కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు, ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, ఆజాద్ ఫౌండేషన్ అధ్యక్షుడు యల్లమిల్లి నాగ సుధాకొండతో పాటు తదితర పార్టీలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆ విగ్రహం వద్ద వేర్వేరుగా జయంతి కార్యక్రమాలు జరిగాయి.

ముమ్మిడివరం: దేశ సంస్కృతీ సంప్రదాయాలను ఖండాంతరాలకు విస్తరించిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని ముమ్మిడివరం ట్రైనీ డీఎస్పీ విష్ణు స్వరూప్ అన్నారు. స్థానిక ఎయిమ్స్ కళాశాలలో కాకినాడ నెహ్రూ యువజన కేంద్రం, పీపుల్స్ సర్వీస్ ఆర్గనైజేషన్, చైతన్య వలంటీర్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ యువజనోత్సవం నిర్వహించారు. పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఎంపీడీఓ జె.రాంబాబు, పీపుల్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు కర్నీడి వెంకటేశ్వరరావు, ఎస్ఎస్ఎస్ మూర్తి, టి.నాగరాజారావు, నాట్ర వీర్రాజు, సీహెచ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం రూరల్: యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అని కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. కలెక్టరేట్‌లో స్వామి వివేకానంద చిత్రపటానికి పుష్పగుచ్ఛాలతో నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ప్రతిభావంతులైన యువతకు గుర్తింపును అందించడంతో పాటు, వారిని దేశ నిర్మాణం దిశగా ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జాతీయ యువజనోత్సవాలు నిర్వహిస్తారన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి సీహెచ్ సత్తిబాబు మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థలు ఈవెంట్లు, డిబేట్లు, పోటీలు, రక్తదాన శిబిరాలు నిర్వహించినట్లు చెప్పారు. వికాస జిల్లా మేనేజర్ జి.రమేష్, వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలి



పైడా ఇంజినీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాల్లో అధికారులు మురళీధర్, సూర్యప్రకాష్

తాళ్లరేవు: భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కాకినాడ సీపోర్ట్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎం.మురళీధర్, జిల్లా పరిశ్రమల శాఖ ఐపీఓ టీవీ సూర్యప్రకాష్ అన్నారు. శుక్రవారం పటవల పైడా ఇంజినీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ పైడా క్రాంతి పేరిట ఏర్పాటైన రంగవల్లులు, హరిదాసుల సంకీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, బొమ్మల కొలువులు, సంక్రాంతి ప్రభలు తెలుగువారి సంస్కృతిని చాటిచెప్పే విధంగా ఉన్నాయన్నారు. కనుమరుగవుతున్న సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు తెలియజేసే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పైడా విద్యా సంస్థల చైర్మన్ పైడా సత్యప్రసాద్, సెక్రటరీ పైడా సత్యశ్రీరామ్, నిత్యా శ్రీరామ్, కళాశాల డీన్ వీరభద్రరావు, డిప్యూటీ డైరెక్టర్ కె.రవీంద్రరెడ్డి, ప్రిన్సిపాల్ పీవీ సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బందికి పదోన్నతులు

యానాం: స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో కానిస్టేబుళ్లుగా వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి పదోన్నతులు కల్పిస్తూ శుక్రవారం పుదుచ్చేరి హోం శాఖ కార్యదర్శి ఎంపీ హీరాన్ ఆదేశాలు జారీ చేశారు. ఎస్సైలుగా కవల రమణమూర్తి, పెద్దిరెడ్డి సతీష్, కాలే సుబ్రహ్మణ్యం, పట్టాభి రామయ్య, దాసరి చిట్టిబాబు, సబ్బతి అప్పారావు, జువ్వల బాల, జువ్వల స్వామి, దడాల సీతారత్నం, పాలిమేర సుబ్రహ్మణ్యం, సంపత్‌కుమార్ పదోన్నతి పొందారు. అదేవిధంగా ఏఎస్సైలుగా పెదపాటి బాబి, సంపతి ఈశ్వరరావు, కోన సుబ్రహ్మణ్యం, కనకాల నాగేశ్వరరావు, తిక్కిరెడ్డి కృష్ణ, వడగన రమేష్, అరిశెట్టి గణేష్, దవులూరి హరినాథ్, కోన సర్వేశ్వరరావు, కోన మురళీ, కాచర్ల జగన్నాథం, సక్కా శ్రీను, చింతా వీరభద్రరావు, కర్రి కృష్ణమూర్తి, సూరంపూడి ఉపేంద్ర, ప్రతాప్, వాసంశెట్టి శ్రీనివాస్, పెంకే గణేష్, పంపన మూర్తి, కడలి శ్రీనివాస్, కడలి మాధవ్, కడలి మధు, దడాల శ్యామ్‌సుందర్, ఎర్రగుంట భూషణంకు పదోన్నతి వచ్చింది.

అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు



ఐ.పోలవరంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేస్తున్న అధికారులు

ఐ.పోలవరం: సంక్రాంతి పండగల నేపథ్యంలో మండలంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఎస్.రాజేష్ అన్నారు. పేకాట, గుండాట, కోడిపందేల నివారణపై దృష్టి సారించామన్నారు. ఐ.పోలవరం, మురమళ్ల, కొమరగిరి తదితర గ్రామాల్లో శుక్రవారం తహసీల్దార్ ఝాన్సీకుమారి, ఎంపీడీఓ చైతన్య, ఎస్సై రాజేష్‌లు కోడిపందేలు జరిగే ప్రదేశాలకు వెళ్లి అక్కడి ప్రజలకు అవగాహన కల్పించారు.

ఉప్పలగుప్తం: సంక్రాంతి పండగను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని సీఐ పి.వీరబాబు కోరారు. ఉప్పలగుప్తం పోలీస్ స్టేషన్‌లో సంక్రాంతి పండగ సందర్భంగా నిర్వహించే ఉత్సవాలపై కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమనపల్లి, నంగవరం, గొల్లవిల్లి, వాడపర్రు, సన్నవిల్లి, ఎస్.కొత్తపల్లి గ్రామాల్లో నిర్వహించే ప్రభల తీర్థాలు శాంతి భద్రతలకు ఇబ్బంది లేకుండా జరుపుకోవాలని సూచించారు. కోడి పందేలు, గుండాటలు నిర్వహించే వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాలని తహసీల్దార్ జవ్వాది వెంకటేశ్వరి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎస్ఐ జి.వెంకటేశ్వరరావుతో కలసి సమావేశం ఏర్పాటు చేశారు.

కాట్రేనికోన: కోడిపందేలు, జూద క్రీడలు, పేకాట, గుండాటలు, అశ్లీల నృత్యాలు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ముమ్మిడివరం సీఐ కొండయ్య తెలిపారు. గెద్దనాపల్లి, చెయ్యేరులలో కోడి పందేలు నిర్వహించే స్థలాలను పరిశీలించి నిర్వాహకులకు నోటీసులు అందజేశారు.

రైతులు ఐక్యంగా సాగాలి



అభినందన సభలో మాట్లాడుతున్న కోరుకొండ సత్యనారాయణ

ఐ.పోలవరం: రైతులు ఐక్యంగా సాగితే ఏదైనా సాధించవచ్చని రైతు సంఘ కో ఆర్డినేటర్ కోరుకొండ సత్యనారాయణ అన్నారు. మురమళ్ల–గుత్తెనదీవి పంట కాలువ ఆధునీకరణ చేయడంపై రైతులు, కోఆర్డినేటర్ కె.సత్యనారాయణ, జెడ్పీటీసీ ముదునూరి సతీష్‌రాజు, మండల పార్టీ కన్వీనర్ పిన్నంరాజు వెంకటపతిరాజు ఆత్మీయ సమావేశాన్ని ఎదుర్లంకలో నిర్వహించుకున్నారు. ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ చొరవతో తక్షణమే నిధులు విడుదల చేయడంతో యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి కాలువను ఆధునీకరించారని వారు అన్నారు. పంట కాలువ ఆధునీకరణ కోసం శ్రమించిన పైముగ్గురినీ రైతులు సత్కరించారు. సత్యనారాయణ మాట్లాడుతూ పనుల మరమ్మతులకు సహకరించిన ఎమ్మెల్యే, కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో సాగిరాజు వాసురాజు, ముదునూరి శ్రీనురాజు, వరహాల రాజు, చిక్కాల సత్తిబాబు, సూర్యనారాయణరాజు, వేగేశ్న సత్యనారాయణ రాజు తదితరులు ఉన్నారు.

పేదలంతా ఒక్కటై ఎదగాలి



మాట్లాడుతున్న మాజీ ఐఏఎస్ అధికారి విజయకుమార్

కాట్రేనికోన: కుల, మతాలకు అతీతంగా బడుగు, బలహీన వర్గాలు ఒక్కటై ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలని మాజీ ఐఏఎస్ అధికారి విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. పేదలు ఆత్మ గౌరవంగా బతకాలనే నినాదంతో ఆయన ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పేదల ఐక్యతా విజయపథం పాదయాత్ర శుక్రవారం కాట్రేనికోనకు చేరుకుంది. విజయ్‌కుమార్ తిరుపతి జిల్లా తడ నుంచి ప్రారంభించిన పాదయాత్ర 2,400 కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు గడిచినా పేదల జీవితాలు మారలేదన్నారు. నల్లా నరసింహమూర్తి, కాశి హనుమంతరావు, గెల్లా రాజేంద్ర, లత, భాస్కరశాస్త్రి పాల్గొన్నారు.

'ఆరోగ్య సురక్ష'తో పేదలకు భరోసా



కేశనకుర్రులో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు



చినకొత్తలంకలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం



డి.రావులపాలెంలో ఆరోగ్య సురక్ష కిట్లు అందిస్తున్న జీవీకే చైర్మన్ తిక్కా ప్రసాద్

ఐ.పోలవరం: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలతో పేదలకు ప్రభుత్వం ఆరోగ్య భరోసా కల్పిస్తోందని ఎంపీడీఓ చైతన్య అన్నారు. శుక్రవారం ఐ.పోలవరం మండలం కేశనకుర్రు–3 సచివాలయం పరిధి జెడ్పీ పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో కంటి, ఎముకలు, వివిధ రకాల వ్యాధులకు సుమారు 300 మందిని ప్రత్యేక వైద్యులు పరీక్షించి, మందులు అందించారు. పలువురిని ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు సిఫార్సు చేశారు. ఈ శిబిరంలో సర్పంచ్ బీరసత్యకుమారి, వైద్యులు డి.శివగాయిత్రి, రాజేష్‌బాబు, రాజేష్, పూర్ణ, ప్రణీత తదితరులు ఉన్నారు.

చినకొత్తలంకలో..

ముమ్మిడివరం: చినకొత్తలంక సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సర్పంచ్ పొత్తూరి ఉమారాణి అధ్యక్షతన జరిగిన ఈ శిబిరంలో సుమారు 300 మంది సేవలు పొందారు. కొత్తలంక సొసైటీ అధ్యక్షుడు పీటీవీ వర్మ, మర్లపాలెం సర్పంచ్ విత్తనాల నాగ బ్రహ్మేశ్వరరావు, ఎంపీడీఓ జె.రాంబాబు, తహసీల్దార్ సీహెచ్ విజయశ్రీ, పెన్మత్స చిట్టిరాజు, పెయ్యల చిట్టిబాబు, పాము చిట్టిబాబు, పొత్తూరి వీణారాణి తదితరులు పాల్గొన్నారు.

డి.రావులపాలెంలో..

అల్లవరం: డి.రావులపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పెద్దిరెడ్డి రాము అధ్యక్షతన నిర్వహించారు. గోడిలంక పీహెచ్‌సీ వైద్యాధికారి సుమ, స్పందన ఆధ్వర్యంలో రోగులకు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందించారు. 303 మంది సేవలను వినియోగించుకున్నారు. జీవీకే చైర్మన్ తిక్కా ప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు తిక్కా శేషుబాబు, ఈఓపీఆర్డీ ఎస్‌వీవీ సత్యనారాయణ, నాయకులు తిక్కా బాబి, కార్యదర్శి పి.శ్రీనివాస్, సూపర్‌వైజర్లు సుధాకర్, పీహెచ్ఎన్ రత్నకుమారి, పద్మ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సంప్రదాయాలు ప్రతిబింబించే సంక్రాంతి



కలెక్టరేట్‌లో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న కలెక్టర్ హిమాన్షు శుక్లా, అధికారులు

అమలాపురం రూరల్: తెలుగు సంప్రదాయాలు సంక్రాంతి పండగలో ప్రతిబింబిస్తాయని కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. ముందస్తు సంక్రాంతి సంబరాలు అమలాపురం కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భోగి మంటలు, గొబ్బిళ్లు, రంగవల్లులు, హరిదాసులు, పిండి వంటలు ఇలా ఎన్నెన్నో కలసి ఒకే చోట సందడి చేసే పండగ సంక్రాంతి అన్నారు. సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దంగా జరుపుకునే అతిపెద్ద పండగ సంక్రాంతి అన్నారు. నేటి తరానికి విద్యతో పాటు మన సంస్కృతి సంప్రదాయాలను వారసత్వంగా అందించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి వేడుకలను పల్లెటూరి వాతావరణంలో కన్నుల పండువగా నిర్వహించుకోవాలని సూచించారు. సిబ్బందితో కలిసి గాలిపటాలు ఎగురవేశారు. జిల్లా రెవెన్యూ అధికారి సీహెచ్ సత్తిబాబు పాల్గొన్నారు.

రిసోర్స్ పార్క్‌కు వ్యతిరేకంగా ధర్నా



రిసోర్స్ పార్క్ వద్దంటూ చేస్తున్న ధర్నాలో ఎమ్మెల్యే అశోక్, మాజీ మంత్రి మల్లాడి

యానాం: స్థానిక గోపాల్‌నగర్‌కు సమీపంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్, వ్యర్థాలను వేరు చేసే రిసోర్స్ రికవరీ పార్క్‌కు వ్యతిరేకంగా గ్రామస్తులు శుక్రవారం ధర్నా చేశారు. ఇందులో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్, ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి, మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు పాల్గొని తమ మద్దతు ప్రకటించారు. ఎమ్మెల్యే శ్రీనివాస అశోక్ మాట్లాడుతూ రిసోర్స్ పార్క్ ఏర్పాటును తాను మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఈ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ డంపింగ్ యార్డు సమస్యపై తాను పుదుచ్చేరి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పెండెం ప్రకాష్, రిటైర్డ్ ఆర్ఏఓ నామాడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక శాస్త్రానికి ఆయువుపట్టు యల్లాప్రగడ

ఐ.పోలవరం: సరికొత్త ఆవిష్కరణల శాస్త్ర దిగ్గజమైన డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు జీవితం ఆధునిక శాస్త్రానికి ఆయువుపట్టులా నిలుస్తుందని పలువురు సామాజిక కార్యకర్తలు అన్నారు. డాక్టర్ యల్లాప్రగడ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మురమళ్లలో పీటీఎం ఆధ్వర్యంలో ఏర్పాటైన కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొని మాట్లాడారు. తెలుగువాడైన సుబ్బారావును శాస్త్ర ప్రపంచం అన్ని కాలాల్లో గుర్తు చేసుకుంటుందన్నారు. పి.వెంకటేశ్వరావు, కె.సత్యవతి, ఏవీఎస్ఎన్ మూర్తి, పి.సూర్యావతి తదితరులు ఉన్నారు.